ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
సోమవారం 26 మే 2025



ఉష్ణోగ్రత
గరిష్ఠం 34.2
కనిష్ఠం 19.9

నేడు ఖానాపూర్‌కు డిప్యూటీ సీఎం భట్టి రాక

- రూ.240 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- బహిరంగ సభ కోసం భారీగా జన సమీకరణ
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు



సభాస్థలిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


తలకొండపల్లి, మే25(ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం తలకొండపల్లి మండలం ఖానాపూర్‌లో పర్యటించనున్నారు. రూ240 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల, 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో ఖానాపూర్ గ్రామంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. కల్వకుర్తి నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన ఎనిమిది సబ్‌స్టేషన్లకు ఒకే శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏరాట్లు చేశారు. భట్టితో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి రానున్న నేపథ్యంలో సభాస్థలిని ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే కసిరెడ్డి పరిశీలించారు. అధికారులకు, నాయకులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్నం 2గంటలకు ఖానాపూర్‌కు ఉప ముఖ్యమంత్రి చేరుకుంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే సభకు భారీగా జనసమీకరణ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, పీఏసీఎస్ ఛైర్మన్ గట్ల కేశవ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నర్సింహ, కాసు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, యాదగిరి, వెంకటేశ్, రమేశ్ యాదవ్, వెంకట్ రెడ్డి, బీచ్యనాయక్ పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప బోనాలు



యాచారం, మే 25(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మల్కీజ్‌గూడలో ఆదివారం బీరప్ప బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయం వద్ద స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ర్యాలీలో డప్పు చప్పుళ్లు, శివసత్తుల విన్యాసాలు అలరించాయి. సోమవారం బీరప్ప స్వామివారి కల్యాణం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ఉమ్మడి జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వీటికి పక్కా భవనాలు లేక ఏళ్ల తరబడి అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఆదాయం పుల్లుగా ఉన్నప్పటికీ పక్కా భవనాలు నిర్మించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. అద్దె భవనాల్లో అరకొర వసతులు ఉండటంతో అధికారులు, రిజిస్ట్రేషన్ల కోసం వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం కూర్చోవడానికి కుర్చీలు, తాగేందుకు నీరు, మూత్రశాలలు అందుబాటులో లేక సతమతమవుతున్నారు. అద్దెలు భారమవుతున్నా, సమస్యలతో తాండవం చేస్తున్నా వీటి నిర్మాణాల గురించి అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



అద్దె భవనంలో కొనసాగుతున్న ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

అద్దె భవనాలు.. అరకొర వసతులు!

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్వహణ అస్తవ్యస్తం

- ఉమ్మడి జిల్లాలో ఏళ్ల తరబడి పక్కా భవనాలు కరువు
- రంగారెడ్డి జిల్లాలో 18 ఆఫీసులు అద్దె భవనాల్లోనే..
- కనిపించని కుర్చీలు, తాగునీరు, మూత్రశాలలు
- ఆదాయం ఉన్నా సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం
- స్థలాలున్నా నిధులు మంజూరు చేయని ప్రభుత్వం
- పేరుకుపోయిన కోట్ల రూపాయల అద్దె



చేవెళ్ల రిజిస్ట్రేషన్ కార్యాలయం నిర్మాణం కోసం కేటాయించిన భూమి

రంగారెడ్డి అర్బన్, మే 25 (ఆంధ్రజ్యోతి) : అద్దె భవనాల్లో అవస్థల నడుమ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం తీసుకొచ్చే సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాలు సమస్యలతో సతమతమవుతున్నాయి. ఆదాయంలో ప్రథమ స్థానంలో ఉన్నా వసతుల కల్పనలో అధమస్థానాల్లో ఉన్నాయి. ఏళ్ల తరబడి పక్కా భవనాలకు నోచుకోవడం లేదు. కార్యాలయాల్లో కూర్చునేందుకు కుర్చీలు, తాగేందుకు నీరు, మూత్రశాలలు కూడా లేవు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు అధునాతన భవనాలు నిర్మిస్తామని పాలకులు చేసిన ప్రకటనలు నీటి బుడగల్లా మారిపోయాయి. కెఫెటేరియాలు, వెయిటింగ్ లాంజ్‌లు ఇతర హంగులతో కార్పొరేట్ ఆఫీసుల తరహాలో ఈ బిల్డింగ్‌లు

మిగతా 7వ పేజీలో..

మాట్లాడుతున్న జంగయ్య



శిక్షణ శిబిరం జయప్రదం చేద్దాం

సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమాకుల జంగయ్య

చేవెళ్ల, మే 25 (ఆంధ్రజ్యోతి) : చేవెళ్లలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర జనసేవ దళ్ శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమాకుల జంగయ్య కోరారు. ఆదివారం చేవెళ్లలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈనెల 26 నుంచి 31వ తేదీ వరకు చేవెళ్లలోని సత్యసాయి గ్రామర్ స్కూల్‌లో శిక్షణ శిబిరం జరుగుతుందన్నారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ కార్యదర్శి కే.నారాయణ, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు హాజరు కానున్నారని చెప్పారు. కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. శిక్షణ శిబిరానికి పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, కే.రామస్వామి ఉన్నారు.

25 మంది రక్తదానం

షాద్‌నగర్ అర్బన్, మే 25 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ 4కె ఫిట్నెస్ క్లబ్ నిర్వాహకుడు ఆశన్నగారి మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతమైంది.ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణభిక్ష పెట్టు రక్తం కొరత తీర్చడానికి ఏర్పాటు చేసిన శిబిరానికి 25 మంది యువతీ, యువకులు హాజరై రక్తదానం చేశారని తెలిపారు. సామాజిక బాధ్యతతో శిబిరాన్ని ఏర్పాటు చేసిన మధుకర్‌రెడ్డిని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు భుజంగారెడ్డి, యువ సత్తా యూత్ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్‌లు అభి నందించారు. ఈ కార్యక్రమంలో రఘువీర్‌రెడ్డి, ముక్తేశ్వర్, వంశీగౌడ్, వేణుగోపాల్, కోట భరత్, నవీన్, భాను, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



- పంట సాగుకు రైతుల ఆసక్తి
- ప్రభుత్వ ప్రోత్సాహంతో సాగుకు మొగ్గు
- సబ్సిడీపై మొక్కలు, డ్రిప్ పరికరాలు
- అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ, ఉద్యాన అధికారులు
- జిల్లేడ్ చౌదరిగూడ, కొందుర్గు మండలాల్లో 147.55 ఎకరాల్లో పంట

ఆయిల్‌పామ్ వైపు అడుగులు

సాగుపై అవగాహన కలిస్తున్నాం

ఆయిల్‌పామ్‌కు మంచి ధర లభిస్తుండడంతో మండలంలో రైతులు పంటను సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు. వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. అలాగే మిగతా రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్నాం. పంటలు సాగు చేసినవారికి మెలకువలు, సూచనలు చేస్తున్నాం.



హిమబిందు, ఉద్యానశాఖ అధికారి, ఉమ్మడి కొందుర్గు మండలం



లచ్చంపేటలో సాగు చేసిన ఆయిల్‌పామ్

చౌదరిగూడ, మే 25(ఆంధ్రజ్యోతి): ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోంది. సంప్రదాయ పంటలు కాకుండా వినూత్న పంటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహిస్తోంది. ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలికంగా ఆదాయం వచ్చే ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలని అవగాహన కల్పిస్తుంది. ఇందుకోసం వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో వెళ్లి రైతులను కలిసి ఆయిల్ పాము సాగు వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తున్నారు. ఆయిల్‌పామ్ మొక్కలు నాటిన నాలుగేళ్ల తర్వాత దిగుబడి వస్తుందని, ఈలోపు అంతర పంటలను పండించుకోవచ్చని అవగాహన కల్పిస్తున్నారు. సాగు విస్తీర్ణం పెంచేందుకు సబ్సిడీపై మొక్కలు, డ్రిప్పు పరికరాలను ప్రభుత్వమే అందిస్తుందని తెలియజేస్తున్నారు.

ఉమ్మడి కొందుర్గులో మొదటిసారిగా..

ఎన్ఎంఈవో ఓపి పథకం కింద 2019-20 సంవత్సరంలో పైలట్ ప్రాజెక్టుగా నాలుగు జిల్లాలను ఎంపిక చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణపేట్, వనపర్తి, గద్వాల్, మంచిర్యాల, మహబూబాబాద్‌లో

మిగతా 8వ పేజీలో..



అల్లుకుపోతున్న విద్యుత్ వైర్లు

6

- షార్ట్‌సర్క్యూట్‌తో కాలుతున్న పంపుసెట్లు
- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో అన్నదాతలు



కంపు.. కంపు

8

- పొంగిపొర్లుతున్న మురుగు
- ఎక్కడ పడితే అక్కడ చెత్త
- దుర్వాసనతో ప్రజల అవస్థ
- కొత్తూర్ మండలం ఇన్ముల్‌నర్వలో దుస్థితి

మొల్ల జీవితం మహిళలకు స్ఫూర్తిదాయకం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి , ఎన్‌బీసీ మాజీ సభ్యుడు ఆచారి



సమావేశంలో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

తలకొండపల్లి, మే25(ఆంధ్రజ్యోతి): మొల్ల జీవితం మహిళలకు స్ఫూర్తిదాయకమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఎన్‌బీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు నడికుడ జయంత్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయానంద్ అన్నారు. సంస్కృతంలో ఉన్న వాల్మీకి రామాయణాన్ని అచ్చ తెలుగులో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో అనువదించి శ్రీరాముడుకి అంకితమిచ్చిన ఖ్యాతి మొల్ల మాంబకే దక్కిందని వారు కొనియాడారు. తలకొండపల్లి మండల కేంద్రంలో కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం తొలి తెలుగు మహా కవయిత్రి మొల్లమాంబ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం శాలివాహన సంఘం మండల అధ్యక్షుడు దుగ్గాపురం నాగేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మొల్ల రచనా శైలి సరళమైందని, ఆమె జీవితం అందరికీ అనుసరణీయమన్నారు. నన్నయ్య ఆదికవి అయితే, ఆది కవయిత్రి మొల్ల అని కీర్తించారు. మొల్ల ఎవరి ప్రోత్సాహం లేకుండా స్వయం కృషితో రామాయణ కావ్యాన్ని రాసి మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కుమ్మర సంఘం కోశాధికారి రాజలింగం, ఉపాధ్యక్షులు వెంకటేశం, వీరేశం,సాయిలు,రాష్ట్ర కార్యదర్శి నాగపురి నాగేశ్, రాష్ట్ర నాయకురాలు నాగపరిమళ, జిల్లా , మండల నాయకులు కానుగుల వెంకటేశం, జమ్మిశెట్టి మల్లేశ్, బాలయ్య, శ్రవణ్, గణేశ్, మనోజ్‌కుమార్, సుదాకర్, సురేశ్, శంకర్, యాదయ్య, బాల్‌రాజ్, మహేశ్, కరుణాకర్, యాదయ్య, సత్యం, రాజు, శ్రీనివాసులు, రాజు,రవి, నరేశ్, జయమ్మ, మల్లేశ్ పాల్గొన్నారు.

మురుగు కదలదు.. అధికారులు చలించరు



నానక్‌నగర్‌లో రోడ్డుపై పారుతున్న మురుగు

యాచారం, మే 25(ఆంధ్రజ్యోతి): యాచారం మండలంలోని నానక్‌నగర్ గ్రామంలో మురుగు నీటి సమస్య పరిష్కారం కాలేదు. రోజూ రోడ్డుపై పారుతుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈనెల 12న ఆంధ్రజ్యోతిలో వచ్చిన 'మురుగు నీటి సమస్యకు పరిష్కారమేది?' కథనానికి ఇన్‌చార్జి ఎంపీడీవో శైలజ, ఎంపీవో శ్రీలత స్పందించారు. వారు గ్రామంలో పర్యటించి పది రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు మురుగు నీటిని కుంటలోకి మళ్లించే పనులు చేపట్టలేదు. మురుగు కంపును భరించలేకపోతున్నామని, దోమల బెడద అధికమైందని గ్రామస్తులు వాపోతున్నారు. నానక్‌నగర్ పంచాయతీలో రూ.2,22,834 నిధులున్నా మురుగు సమస్యను పాలకులు కానీ, అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే ఉంటే కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం

- జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు
- చేవెళ్లలో డీలర్లకు అవగాహన కార్యక్రమం



మాట్లాడుతున్న నర్సింహారావు

చేవెళ్ల, మే 25(ఆంధ్రజ్యోతి) : రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే సహించేది లేదని, పీడీ యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు హెచ్చరించారు. ఆదివారం చేవెళ్లలోని రైతువేదికలో వచ్చే వానాకాలం సీజన్ సాగుపై చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్ తదితర మండలాలోని ఫర్టిలైజర్ దుకాణ నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు, మందులు రైతులకు విక్రయిస్తే డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసినప్పుడు వాటికి సంబంధించిన బిల్లులు తప్పని సరిగా తీసుకోవాలని రైతులకు సూచించారు. ప్రభుత్వ గుర్తింపు ఉన్న దుకాణాల్లోనే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఏడీఏ సురేష్ బాబు, టెక్నికల్ ఏవో హరినాథ్, ఏవోలు శంకర్‌లాల్, ఏఈవోలు ఉన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న ఆంజనేయులు

పేద కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే

కులకచర్ల, మే 25 (ఆంధ్రజ్యోతి): పేద కుటుంబాలకు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అండగా ఉంటారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు అన్నారు. మండలంలోని ముజాహిద్‌పూర్‌లో ఆదివారం కిన్నెర రాములమ్మ(60) అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి స్పందించారు. తాను అందుబాటులో లేకపోవడంతో డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డికి సమాచారం అందించారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో మార్కెట్ కమిటీ చైర్మన్ ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే పంపించిన ఆర్థిక సాయాన్ని రూ.5వేలు మృతురాలి కుటుంబానికి అందజేశారు. పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమయ్య, చంద్రయ్య, భాస్కర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

కులకచర్ల, మే 25 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రైతు వేదికలో సోమవారం జరిగే సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ప్రొసీడింగ్స్ అందజేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామపంచాయతీలకు మొదటి విడతలో 391ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. త్వరలో రెండో విడతలో కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతాయన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

వసూళ్లకు పాల్పడుతూ.. ఫొటోలకు పోజులు!

- మున్సిపాలిటీని దత్తత తీసుకొని దగా చేశారు
- అభివృద్ధి అంటే ఎందో చేసి చూపిస్తా
- బీఆర్ఎస్ నాయకులపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం


ఎమ్మెల్యే శంకర్‌ను సన్మానించిన కౌన్సిలర్ హేమాదేవేందర్‌ముదిరాజ్

కొత్తూర్, మే 25 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాయకులు పరిశ్రమల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, ఫొటోలకు ఫోజులు ఇస్తే అభివృద్ధి ఎలా జరుగుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మున్సిపాలిటీలోని 6వ వార్డులో విద్యుత్ టవర్ ప్రారంభంతో పాటు, పలు వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. కాగా, 6వ వార్డులో 20ఏళ్లుగా ఇళ్ల మీద నుంచి వెళ్లిన విద్యుత్ తీగలతో కాలనీవాసులు బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారు. విద్యుత్ షాక్‌కు గురై పలువురు మృత్యువాత కూడా పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే శంకర్ కృషి ఫలితంగా అధికారులు విద్యుత్తీగలను తొలగించి, కాలనీవాసులకు విముక్తి కలిగించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్‌కు కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే కొత్తూర్ మున్సిపాలిటీని దత్తత తీసుకొని దగా చేసి, ప్రజలకు మొండిచెయ్యి చూపారని దుయ్యబట్టారు. మున్సిపాలిటీ అభివృద్ధి ఎందో మేము ఏడాదిలోపే చేసి చూపిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తూర్ మున్సిపాలిటీ రూపు రేఖలు మార్చామని అన్నారు. కోట్లాది రుపాయలు వెచ్చించి ప్రధాన రహదారిని నిర్మించి, బటర్‌ఫ్లై లైట్లు, సీసీ రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణాలు చేపట్టి ప్రజల సమస్యలను దూరం చేశామని గుర్తుచేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు బీఆర్ఎస్ నాయకులు అడ్డువస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులకు పని లేనందున చీటికీమాటికీ పాపిరస్‌పోర్టు రిసార్టులో విలేఖరుల సమావేశం ఏర్పాటుచేసి ఇష్టమొచ్చినట్లు కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఇకముందు అలా జరిగితే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కలిసి వస్తే స్వాగతిస్తామని, అడ్డు తగిలితే ప్రజలే బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే హెచ్చరించారు. కార్యక్రమాల్లో షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కౌన్సిలర్ జయమ్మ జనార్ధన్‌చారి, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు జె.సుదర్శన్‌గౌడ్, హరినాథ్‌రెడ్డి, జంగ నర్సింహ, మాజీ సర్పంచులు జెనిగె జగన్, అంబటి ప్రభాకర్, నాయకులు మామిడి సిద్దార్థరెడ్డి, ఇందూరి శ్రీనివాస్, కర్రోళ్ల సురేందర్, నవీన్‌చారి, చిల్కమర్రి నర్సింహా, మహేష్‌గౌడ్, మధురాపురం బాల్‌రాజ్‌గౌడ్, కొమ్ము కృష్ణ, కుమారస్వామిగౌడ్, చంద్రపాల్‌రెడ్డి, గోవింద్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అల్లుకుపోతున్న విద్యుత్‌వైర్లు

- షార్ట్‌సర్క్యూట్‌తో కాలుతున్న పంపుసెట్లు
- ఆందోళన చెందుతున్న అన్నదాతలు


ట్రాన్స్‌ఫార్మర్‌కు ఒకే స్తంభం నుంచి వస్తూ అల్లుకుపోతున్న హెచ్‌టీ, ఎల్టీ లైన్లు

షాద్‌నగర్ అర్బన్, మే 25(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగానికి విద్యుత్తు సరఫరా కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌కు వచ్చే హైటెన్షన్ (హెచ్‌టీ), లోటెన్షన్(ఎల్టీ)వైర్లు ఒకే స్తంభానికి ఉండడంతో గాలివస్తే అల్లుకుపోయి, షార్ట్‌సర్క్యూట్ వల్ల పంపుసెట్లు కాలిపోతున్నాయని ఫరూఖ్‌నగర్ మండలంలోని రామేశ్వరం గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామేశ్వరం గ్రామ పంచాయతీలోని శ్మశానవాటిక పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు వచ్చే హెచ్‌టీ, ఎల్టీ వైర్లు చిన్నపాటి గాలివస్తే అల్లుకుపోయి, మంటలు వస్తున్నాయని రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ సమయంలో పనిచేస్తున్న విద్యుత్తు పంపుసెట్లు తరచూ కాలిపోతున్నాయని తెలిపారు. ఒకే స్తంభం నుంచి హెచ్‌టీ, ఎల్టీ వైర్లను ట్రాన్స్‌ఫార్మర్‌కు తేవడం, అవి వేలాడి ఉండడంతో గాలి దుమారానికి అల్లుకుపోతున్నాయని రైతులు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కేబుల్‌వైర్లు కూడా పూర్తిగా కాలిపోయి, అస్తవ్యస్తంగా మారిందని తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్తు సిబ్బందికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును ఇస్తున్నామన్న భావనతో రైతుల సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని, షార్ట్‌సర్క్యూట్‌తో జరగరాని ప్రమాదం జరిగితే విద్యుత్తు సిబ్బంది బాధ్యత వహించాలని రైతులు హెచ్చరిస్తున్నారు.

చెప్పినా పట్టించుకోవడం లేదు



వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గాలివానలకు హెచ్‌టీ, ఎల్టీ వైర్లు అల్లుకుపోయి మంటలు వస్తూ, విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. విద్యుత్తు పంపుసెట్లు కూడా కాలిపోతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్‌కు వచ్చే వైర్లను సెపరేట్ చేసి, కేబుల్ వైర్లను మార్చాలని పలుమార్లు లైన్‌మ్యాన్‌కు చెప్పాను. వైర్లను సరిచేయకపోవడంతో తాను కూడా నష్టపోతున్నా.

సంపత్, మాజీ సర్పంచ్,రామేశ్వరం

భూమిక మృతదేహం అప్పగింతకు నిరాకరణ

- ఈనెల 21న అబూజ్‌మడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి
- ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లా ఆస్పత్రికి వెళ్లిన మావోయిస్టు భూమిక తండ్రి, బంధువులు
- డెడ్‌బాడీని ఇవ్వడానికి నిరాకరించిన అక్కడి పోలీసులు

కేశంపేట, మే 25 (ఆంధ్రజ్యోతి): ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మవోయిస్టు భూమిక అలియాస్ వన్నాడ విజయలక్ష్మి(38) మృతదేహం అప్పగించేందుకు ఛత్తీస్‌గఢ్ పోలీసులు నిరాకరించారు. ఈమేరకు ఆదివారం ఆమె బంధువులు ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం వేముల్‌నర్వ గ్రామానికి చెందిన వన్నాడసాయిలు చిన్న కూతురు భూమిక ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌లోని ఓయూలో పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరింది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొంది. ఈక్రమంలో 2013-14 మధ్య అజ్ఞాతంలోకి వెళ్లిన ఆమె ఈనెల 21న ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్‌లో పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన విషయం విధితమే. అయితే, ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన భూమిక మృతదేహాన్ని తీసుకురావడానికి ఆమె తండ్రి సాయిలుతో పాటు సమీప బంధువులు మృతదేహాలను భద్రపరిచిన ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లా ఆసుపత్రికి వెళ్లారు. అక్కడి పోలీసులను సంప్రదించగా వారు కేశంపేట పోలీసుల నుంచి వివరాలు సేకరించారు. అయితే, భూమిక మృతదేహం ఇవ్వడానికి అక్కడి పోలీసులు నిరాకరిస్తున్నారని సాయిలు, బంధువులు తెలిపారు. ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారని వారు తెలిపారు.

మృతదేహం అప్పగిస్తే..

నేడు గ్రామానికి..

కాగా, ఛత్తీస్‌గఢ్ పోలీసులు అక్కడ అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేసి భూమిక మృతదేహం ఇస్తే నేడు(సోమవారం) గ్రామానికి చేరుకునే అవకాశం ఉంది. అయితే, పోలీసులు మృతదేహాన్ని ఇవ్వడానికి నిరాకరిస్తే మరుసటి రోజు అంటే రేపు(మంగళవారం) గ్రామానికి పంపించనున్నట్లు సమాచారం.


నారాయణపూర్ జిల్లా ఆసుపత్రి

ఎమ్మెల్యేను కలిసిన మాజీ ప్రజాప్రతినిధులు


ఎమ్మెల్యేతో అల్లాపూర్‌కు చెందిన మాజీ నేతలు

తాండూరు రూరల్, మే 25, (ఆంధ్రజ్యోతి): మండలంలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పలువురు తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం కలిసి గ్రామసమస్యల గురించి వివరించారు. గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం, ఆరోగ్యకేంద్రం, ఎస్సీకాలనీ, మురుగుకాల్వలు, సీసీరోడ్డు సమస్యలపై ఎమ్మెల్యేకు వివరించారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ ఉపసర్పంచ్ యాదయ్యగౌడ్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, ప్రశాంత్‌గౌడ్, బి.రమేశ్, శ్రవణ్‌గౌడ్, మోహన్‌రాథోడ్, నారాయణచారి, కాంగ్రెస్ యువ నాయకులు ఉన్నారు.

అంబేడ్కర్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

ఘట్‌కేసర్, మే25 (ఆంధ్రజ్యోతి): యువత అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రబుద్ధ భారత్ సంస్థ ప్రతినిధి మీసాల అరుణ్ కుమార్, అర్జున్ అన్నారు. అంబేడ్కర్‌కు నివాళి కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఘట్‌కేసర్‌లోని ఎదులాబాద్ రోడ్డులో గల అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో అసమానతలు రూపుమాపడానికి అంబేడ్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో దాసు, రాందాస్, లలిత్, సత్యం, రాజేష్, వెంకటేశ్వర్లు, గణేష్, జగదీష్, శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.


ఘట్‌కేసర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ధ్యేయం


అంతప్పగూడలో ప్రొసీడింగ్స్ అందిస్తున్న భీంభరత్

శంకర్‌పల్లి/షాద్‌నగర్‌రూరల్, మే 25(ఆంధ్రజ్యోతి): పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఆ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి భీంభరత్ తెలిపారు. మహారాజ్‌పేట్, అంతప్పగూడ, పొన్నగుట్ట తండాలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్లకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఇందిరమ్మఇళ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యుడు సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర నాయకుడు ఉదయ్‌మోహన్‌రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రవిందర్‌రెడ్డి. నాయకులు సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మైసయ్య, శ్రీనాథ్‌గౌడ్, కృష్ణారెడ్డి, పెంటయ్య, కిష్టయ్య పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పేదల కళ్లలో ఆనందం కనబడుతోందని కాంగ్రెస్‌పార్టీ ఫరూఖ్‌నగర్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. వెలిజర్ల, లింగారెడ్డిగూడలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజలు చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇల్లు మంజూరవుతుందని, ఎమ్మెల్యే పేదలందరికీ సమన్యాయం చేస్తారని తెలిపారు. ఈసందర్భంగా ప్రొసీడింగ్స్ అందించారు. నర్సింహరెడ్డి, అశోక్, బాల్‌రాజ్, జాంగారిరవి, నర్సింహులు ఉన్నారు.



నియామకపత్రాలు అందజేస్తున్న యాస్కి శిరీష

పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

- బీజేపీ పట్టణ అధ్యక్షురాలు శిరీష

వికారాబాద్, మే 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో పార్టీ పటిష్టతకు కృషి చేయనున్నట్లు బీజేపీ పట్టణ అధ్యక్షురాలు శిరీష తెలిపారు. వికారాబాద్ నూతన కార్యవర్గ నియామకపత్రాలను పట్టణ ప్రభారి పాండుగౌడ్‌కు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు ప్రతీఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మాదవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు శివరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పాండుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, వివేకానందారెడ్డి, పోకల సతీష్, రాములు, చరణ్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో జాప్యం

● కొడంగల్-తాండూర్ మార్గంలో నత్తనడకన సాగుతున్న పనులు



కొడంగల్-తాండూర్ మార్గంలో కంకర వేసి వదిలేసిన దృశ్యం

కొడంగల్, మే 25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటక రాష్ట్రం చించోలి వరకు కొనసాగుతున్న రోడ్డు పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. రెండు సంవత్సరాల కిందట నిధులు మంజూరు కాగా పనులు మాత్రం నత్తనడకన కొనసాగుతున్నాయి. ప్రధానంగా కొడంగల్ నుంచి తాండూరు వరకు రోడ్డు పనుల్లో జాప్యం జరగడంతో వాహనదారులు, ప్రయాణికులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో కంకర వేసి నెలలు గడుస్తోంది. రోడ్డు అభివృద్ధి పనుల్లో ఎరన్‌పల్లి, తిమ్మాయిపల్లి గేటు, దౌలాపూర్ వద్ద కల్వర్టుల నిర్మాణం అసంపూర్తిగా మారాయి. రోడ్డు పనులు చేపట్టే క్రమంలో కనీసం రోడ్డుపై నీళ్లు చల్లకపోవడంతో వాహనదారులు దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మార్గంలో కల్వర్టుల నిర్మాణంలో జాప్యం కారణంగా తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ భూపాల్‌శ్రీధర్

చేవెళ్ల, మే 25(ఆంధ్రజ్యోతి): పండుగలను ప్రజలందరూ శాంతియుతంగా జరుపుకోవాలని చేవెళ్ల సీఐ భూపాల్‌శ్రీధర్ తెలిపారు. ఆదివారం చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో బక్రీద్ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని, రాజకీయ నాయకులు ఎలాంటి గొడవలకు తావులేకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు. సమావేశంలో ఎస్సైలు శ్రీకాంత్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శిరీష, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రికార్డులు నెలకొల్పాలి

● మొబైల్స్‌కు దూరంగా ఉండాలి

● అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్

● మేడ్చల్ జిల్లా సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ క్రీడాపోటీలు



క్రీడాపోటీల్లో గెలుపొందిన బాలబాలికలతో రాజశేఖర్

శామీర్‌పేట, మే 25(ఆంధ్రజ్యోతి): బాలబాలిక విద్యార్థులు, క్రీడాకారులు మొబైల్స్‌కు దూరంగా ఉండాలి, క్రీడాపోటీల్లో పాల్గొని రికార్డులను నెలకొల్పాలి అని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ పిలుపు నిచ్చారు. ఆదివారం తూంకుంట పరిధిలోని రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ గ్రౌండ్స్‌లో రాజశేఖర్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లాస్థాయి సబ్ జూనియర్ సెలక్షన్స్ ట్రయల్స్ అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల పాఠశాలలకు చెందిన 80మంది బాలబాలికల అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్నారు. అండర్-8, 10, 12ఏజ్ గ్రూప్ బాలలు పరుగు పందెం, షాట్‌పుట్, జావలిన్ త్రో, లాంగ్ జంప్ తదితర అథ్లెటిక్స్ ఈవెంట్లలో తలపడ్డారు. ఈ అథ్లెటిక్స్ సెలక్షన్స్ ట్రయల్స్‌లో 20 మంది బాలబాలికల ఉత్తమ ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారు. జూన్ 1న సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్‌లో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అశోక్‌కుమార్ తెలిపారు. ఈ క్రీడాపోటీలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ దయాల్, టెక్నికల్ కమిటీ సభ్యులు తిరుమలరావు, వివిధ పాఠశాలలకు చెందిన పది మంది పీడీలు, కోచ్‌లు పాల్గొన్నారు.

నిరుపయోగంగా 'చెత్త' రిక్షా



కొడంగల్ రూరల్, మే 25 (ఆంధ్రజ్యోతి) ప్రభుత్వం లక్షలు వెచ్చించి పంచాయతీలకు అందించిన చెత్త సేకరణ రిక్షాలు నిరుపయోగంగా మారాయి. మండలంలోని ప్యాలమద్ది గ్రామంలో పెంటకుప్ప పక్కనే చెత్తసేకరణ రిక్షాను వదిలేశారు. చిన్నపాటి మరమ్మతులు చేయిస్తే వినియోగంలోకి వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో పంచాయతీలకు చెత్తసేకరణకు ట్రాక్టర్లను కేటాయించినప్పటికీ ఇంధనం ఉంటేనే బండి కదిలే పరిస్థితి నెలకొంది. రిక్షాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు.

అద్దె భవనాలు.. అరకొర వసతులు!

(ఐదో పేజీ తరువాయి)

నిర్మించాలని భావిస్తున్నా సాధ్యపడటం లేదు. ప్రభుత్వానికి ఆదాయం వచ్చే రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను తొలి విడతలో నిర్మించాలని యోచించినా ఆచరణ యోగ్యం కావడం లేదు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు సంబంధించి ఏళ్ల తరబడి అద్దె పేరుకుపోయింది. అద్దెలు భారమవుతున్నా, సమస్యలతో తాండవం చేస్తున్నా వీటి నిర్మాణాల గురించి అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకున్న దాఖలాలు లేవు.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు గాను స్థలాలు కూడ సేకరించారు. సొంత భవనాలు ఉన్నవాటిని ఆధునికీకరించాలనుకున్నారు. రాష్ట్రంలో 144 సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులున్నాయి. వీటిలో 38 మాత్రమే సొంత భవనాల్లో కొనసాగుతున్నాయి. రంగారెడ్డి రిజిస్ట్రార్ పరిధిలో 22 సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉన్నాయి. అందులో జిల్లా సబ్‌రిస్ట్రేషన్ కార్యాలయం కూడా అద్దె భవనంలోనే కొనసాగడం గమనార్హం. రంగారెడ్డి జిల్లాలో 18, వికారాబాద్ జిల్లాలో నాలుగు రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉన్నాయి. వికారాబాద్ జిల్లా కొడంగల్ సబ్‌రిజిస్ట్రార్ మినహా మిగతావి అద్దె భవనల్లో నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్లకు వచ్చే వారికి కనీసం కూర్చొనే వీలు కూడా లేకపోవడంతో చెట్ల కింద, నీడ దొరికిన చోట సర్దుకుపోతున్నారు. సీజన్లలో కార్యాలయాలు కిక్కిరిసిపోతున్నాయి. కనీసం అక్కడ కూర్చునే పరిస్థితి కూడా లేదు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేవరకు కార్యాలయంలో నిలబడే ఉండాల్సి వస్తుంది.

అరకొర వసతులతో అద్దె భవనాల్లోనే..

నగరానికి కూతవేటు దూరంలో ఉన్న ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు పక్కా భవనాలు లేవు. అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఈ కార్యాలయాల్లో కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కలెక్టరేట్, ఔటర్ రింగ్‌రోడ్డు, ఫార్మాసిటీ, పరిశ్రమలు ఉండటంతో ఇక్కడ భూములకు మంచి డిమాండ్ ఉంది. దీంతో ఈ ప్రాంతంలో భూముల క్రయ విక్రయాలు ఎక్కువగా జరిగి రిజిస్ట్రేషన్ల కోసం అనేక మంది వస్తుంటారు. వీరందరికీ అద్దె భవనంలో కొనసాగే కార్యాలయాల్లో సరైన తాగునీటి వసతి, మూత్రశాలలు లేక అవస్థ పడుతున్నారు. పార్కింగ్ సౌకర్యం కూడా లేక రోడ్లపైనే వాహనాలు నిలుపుతున్నారు. చేవెళ్ల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మించేందుకు కోర్టు పక్కన అనుకుని స్థలం కేటాయించారు. గత 11 సంవత్సరాల క్రితం రూ.62 లక్షలు మంజూరి చేశారు. పక్కా భవన నిర్మించేందుకు కాంట్రాక్టర్ ముందుకు రాక పోవడంతో నిధులు వెనెక్కి పోయాయి. ప్రస్తుతం అయ్యప్ప స్వామి దేవాలయం పక్కన అద్దె భవనంలో కొనసాగుతోంది. కనీస సౌకర్యాలు కొరవడ్డాయి. శంకర్‌పల్లి, గండిపేట్, ఫరూక్‌నగర్, చంపాపేట్, పెద్ద అంబర్‌పేట్, వనస్థలిపురం, సరూర్‌నగర్, శంషాబాద్, అబ్దుల్లాపూర్‌మెట్, వికారాబాద్, పరిగి, తాండూరులో సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అద్దె భవనంలో అవస్థల నడుమ కొనసాగుతున్నాయి. షాద్‌నగర్ పట్టణంలోని నాగులపల్లి రోడ్డులో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణం కోసం 2019లో ప్రభుత్వం 10 గుంటల భూమిని కేటాయించింది. దీనికి అప్పటి హోంమంత్రి మహమూద్ అలీ శంకుస్థాపన చేశారు. కానీ నేటి వరకు ఈ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్ట లేదు. ప్రస్తుతం ఈ స్థలం సమీపంలో ఉన్న ఫంక్షన్ హాల్‌కు పార్కింగ్ స్థలంగా మారింది. 1996లో ఏర్పాటైన రాజేంద్రనగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నేటికీ అద్దె భవనంలోనే కొనసాగుతోంది.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 12 రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉండగా వాటిలో నాలుగిటికి మాత్రమే సొంత భవనాలున్నాయి. మిగిలినవి అరకొర సౌకర్యాల నడుమ అద్దెభవనాల్లో కొనసాగుతున్నాయి. వీటిటి ప్రతీనెల లక్షల్లో అద్దె రూపంలో ఖర్చు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే స్థలాలు చూసినప్పటికీ భవన నిర్మాణాలకు అవసరమైన నిధులు లేకపోవడంతో ప్రక్రియ అక్కడే నిలిచిపోయింది.

ఆరుబయటే వేచి ఉండాలి



ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏళ్ల తరబడిగా అద్దె భవనంలో కొనసాగుతుంది. ఇరుకు గదుల్లో కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. కార్యాలయానికి వచ్చేవారికి కనీస సౌకర్యాలు లేవు. కనీసం వేచి ఉండడానికి గదులులేక ఆరుబయటే ఉండాల్సి వస్తోంది. తాగునీరు, టాయిలెట్ వసతి కూడా లేదు. ముఖ్యంగా మహిళలు మరీ ఇబ్బంది పడుతున్నారు. పార్కింగ్ సౌకర్యం లేక రోడ్లపైనే వాహనాలు నిలుపుతున్నారు. ఈ దారిగుండా వెళ్లేవారికి ఇబ్బంది తప్పడం లేదు. ప్రభుత్వాలకు ఆదాయ వనరు అయినప్పటికీ ఈ కార్యాలయాలపై చిన్నచూపెందుకో అర్థం కావడం లేదు.

- ఏనుగు భరత్‌రెడ్డి, తుర్కగూడ, ఇబ్రహీంపట్నం మండలం



చేవెళ్లలో అద్దె భవనంలో కొనసాగుతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయం



షాద్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మించేందుకు కేటాయించిన స్థలం ఇదే

ఇంటి నిర్మాణానికి వెనకడుగు

● ఇందిరమ్మ ఇళ్లు మంజూరై రెండు నెలలు పూర్తి
● ఊపందుకోని నిర్మాణ పనులు
● బిల్లుల మంజూరీపై లబ్ధిదారుల సందేహం
● భరోసా కల్పిస్తేనే నిర్మాణాలు పూర్తయ్యే అవకాశం

బషీరాబాద్, మే 25 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లు మంజూరై దాదాపు రెండు నెలలు గడుస్తున్నా నిర్మాణ పనులు ఊపందుకోవడం లేదు. ఇళ్లు మంజూరైందనే సంతోషం లబ్ధిదారుల్లో ఉన్నా ఆర్థిక లేమితో నిరుపేద లబ్ధిదారులు కట్టుకునేందుకు వెనకడుగు వేస్తున్నారు.దీంతో ఆశించిన స్థాయిలో ఇళ్ల నిర్మాణాలు జరగకపోగా, పేదల సొంతింటి కలను నిజం చేయాలనే ప్రభుత్వ లక్ష్యం నేరవేరడంలేదు.

లబ్ధిదారుల్లో అనాసక్తి

బషీరాబాద్ మండలంలో కాశీంపూర్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ప్రభుత్వం తొలి విడత ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసింది. గ్రామంలో 193 మందికి ఇళ్లు మంజూరయ్యాయి. దరఖాస్తు సమయంలో ఆసక్తి చూపిన ప్రజలు ఇళ్లు మంజూరయ్యాక నిర్మాణంపై అనాసక్తి కనబరుస్తున్నారు. ఇప్పటి వరకు 17వరకు ఇళ్ల బేస్‌మెంట్ పూర్తికాగా, మిగతా 53 ఇళ్లు ప్రారంభదశలో ఉన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. నిబంధనల ప్రకారం పునాది తీసిన తర్వాత యాప్ సాయంతో ఇంటి నిర్మాణం స్థితిని అధికారులు ప్రభుత్వానికి నివేదిస్తారు. అప్పుడే లబ్ధిదారుల ఖాతాలో రూ.లక్ష జమవుతుంది. మిగతా డబ్బులు కూడా మూడు విడతల్లో జమవుతాయి. ఇదిలా ఉండగా పునాది దశ వరకు అయ్యే రూ.లక్ష ఎక్కడి నుంచి తేవాలని కొందరు పేదలు వాపోతున్నారు. అంత డబ్బులేకనే శిథిలావస్థలో ఉన్న ఇంట్లో ఇన్నిరోజులు కాలం వెళ్లదీశామని చెబుతున్నారు.



కాశీంపూర్‌లో బేస్‌మెంట్ స్థాయిలో ఇంటి నిర్మాణం



కాశీంపూర్‌లో ఇంటి నిర్మాణానికి ముగ్గు వేసిన దృశ్యం

బిల్లులు సకాలంలో రాకుంటే పరిస్థితి ఏంటి?

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు అప్పులుచేసి నిర్మించుకుందామన్నా బిల్లువస్తుందో రాదోననే సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇంటి బిల్లులు సకాలంలో రాకుంటే పరిస్థితి ఎంటి? అనే సందేహంలో కొందరు లబ్ధిదారులు సతమతమవుతున్నారు. నిర్మాణం వ్యయం, స్టీల్, సిమెంట్ ధరలు భారీగా పెరగడంతో ఏం చేయాలో తేచక పలువురు ఇళ్ల నిర్మాణం జోలికి వెళ్లడంలేదు. ఇళ్లు మంజూరైనా మరి కొందరు పెట్టుబడి పెట్టే స్థోమత లేక, స్థలాల కొరతతో ఇళ్లు కట్టుకోవాలనే ఆలోచన కూడా చేయకపోవడం గమనార్హం.

భరోసా ఏది?

ఇళ్ల నిర్మాణం చేపడితే యాప్ ద్వారా దశల వారీగా ఫొటోలు తీసి పంపిస్తే బిల్లులు వస్తాయని, ఇందులో అవకతవకలకు తావులేదని అధికారులు చెబుతున్నా లబ్ధిదారులకు భరోసా కలగడంలేదు. ఒకరిద్దరికి బేస్‌మెంట్ బిల్లులు వస్తే తప్పా ఇంటి నిర్మాణాలపై కొందరు ఆసక్తి చూసే అవకాశం ఉంది. గ్రామంలో ఒకరికి బేస్‌మెంట్ బిల్లు రూ.లక్ష మంజూరైందని, మిగతా ఆరుగురికి కూడా త్వరలో బిల్లులు వస్తాయని గ్రామ కార్యదర్శి అశోక్ చెప్పుకొచ్చారు. హౌసింగ్ అధికారులు బిల్లుల చెల్లింపు విషయమై లబ్ధిదారులకుపూర్తి భరోసా కల్పిస్తే తప్పా ఇంటి నిర్మాణాలు పుంజుకునే అవకాశం కనిపించడంలేదు.



పాఠశాల భవనంపై విద్యుత్ హైటెన్షన్ తీగలు

పొంచి ఉన్న ప్రమాదం!

దుద్యాల, మే 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదుట ఉన్న చెట్లపై, బోర్డుపై విద్యుత్ తీగలు కిందికి వేలాడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా పాఠశాల మైదానం మీదుగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ హైటెన్షన్ తీగల ప్రాంతంలో పోలీస్‌స్టేషన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, విద్యావనరుల కేంద్రం ఉన్నాయి. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ హైటెన్షన్ తీగలను తొలగించి మరొక ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరుతూ విద్యుత్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రమాదం జరగకముందే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

మందుబాబులకు అడ్డాగా..

దుద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, విద్యావనరుల కేంద్రం ఆవరణ, క్రీడా మైదానంలో విద్యుత్ దీపాలు, సీసీకెమెరాలు లేకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారింది. మద్యం తాగి సీసాలను అక్కడే పడేస్తున్నారు. పాఠశాల సమయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి సెలవులు ఉండటంతో వారికి అడ్డూఅదుపు లేకుండా పోయిందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా క్రీడామైదానంలో హైమాస్ట్ లైట్లు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ఆకతాయిలపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం



25 ఏఎమ్ఎల్ 4: మాట్లాడుతున్న గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్, మే 25(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో కాంగ్రెస్ సర్కార్ నిరుపేదలను తీవ్ర అన్యాయానికి గురిచేసిందని కడ్తాల మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో రెండు, మూడు విడతల్లో సుమారు 1600 కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు చేసుకోగా.. కేవలం 60 మందిని మాత్రమే ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకోగా.. తిరస్కరణకు గురైన వారి వివరాలు, కారణాలు వెంటనే గ్రామ పంచాయతీల వారిగా బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాబోవు స్థానిక ఎన్నికల్లో ప్రజలను మభ్య పెట్టేందుకు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో మరోసారి నాటకానికి తెరలేపిందన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేరలేదన్నారు. రూ.2 లక్షలతోపు రుణమాఫీ సగం మందికి కూడా కాలేదని, రైతు భరోసా ఇంత వరకు అందించకపోవడం శోచనీయమన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు లాయక్‌అలీ, రామచంద్రయ్య, ఇర్షద్, వెంకటేశ్, నాగార్జున, మహేశ్, కృష్ణ, భాష్కర్, మహేశ్ నాయక్, తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో జింక మృత్యువాత



మృతి చెందిన జింక

కందుకూరు, మే 25(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి(కొత్తూరు గేటు) పెద్దమ్మ గుడి సమీపంలో జింక రోడ్డు దాటుతుండగా ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఫారెస్టు సెక్షన్ అధికారి విజయభాస్కర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అప్పటికే జింక మృతి చెందిందని ఆయన తెలిపారు. మృతిచెందింది మగ జింక అని చెప్పారు. వెంటనే సమీపంలోని రాచులూరు పశువైద్యశాలకు తరలించారు. పశువైద్యాధికారి షాహిన్ షేక్ సిబ్బందితో కలిసి మృతి చెందిన జింకకు పోస్టుమార్టం చేశారు. అనంతరం జింకను ఖననం చేశారు. ఈ సందర్భంగా విజయభాస్కర్‌రెడ్డి, డాక్టర్ షాహిన్‌షేక్‌లు మాట్లాడారు. లేమూరు పడమటి కంచలో సుమారు 5 జింకలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి మహేశ్వరం మండలంలో మహబ్బత్‌నగర్ గేటు నుంచి లేమూరు పడమటి కంచ ఫారెస్టు ఉందని, అక్కడ వాహనాలను అతివేగంగా నడపరాదని వారు సూచించారు.



వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవంలో ఎంపీ రాజేందర్

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

మేడ్చల్ టౌన్, మే 25 (ఆంధ్రజ్యోతి) శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణ వేడుకలను విష్ణుశౌర్య ఆధ్వర్యంలో ఆదివారం మేడ్చల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. మాల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పేదల జీవన ప్రమాణాల పెంపే ధ్యేయం

● కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, మే 25(ఆంధ్రజ్యోతి): పేదల ఆర్థికార్థిభివృద్ధి, పేదల జీవన ప్రమాణాల పెంపే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలన దక్షతతో ఏడాదిన్నర కాలంలో రాష్ట్రం అద్భుత విజయాలు సాధించి సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో దేశంలో అగ్రస్థానంలో నిలిచిందని ఆయన తెలిపారు. ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కసిరెడ్డి పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరైన ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రజాబలం ముందు స్వార్థ శక్తుల కుట్రలు ఫలించవన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం రాష్ట్రంలో విపక్షాలు ఉనికి లేకుండా పోతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం అవుతుందన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నట్లు నారాయణ రెడ్డి చెప్పారు. నియోజకవర్గంలో రూ.500 కోట్లతో రోడ్ల ఆధునీకరణ, నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, యాదయ్య, సీత పెద్దయ్య, విజయ్‌రాథోడ్, రవీందర్, బాబా తదితరులు పాల్గొన్నారు.

'బీటీ-3' విత్తనాలు విక్రయిస్తే చర్యలు



- నిశాంత్ కుమార్, ఏడీఏ, షాద్‌నగర్

ఫటా ఫట్

షాద్‌నగర్ అర్బన్, మే 25(ఆంధ్రజ్యోతి): కూలీల సమస్య, పెట్టుబడి నియంత్రణ కోసం కొందరు రైతులు బీటీ పత్తి విత్తన సాగుపై మక్కువ చూపుతున్నారు. ప్రభుత్వం నిషేధించిన బీటీ-3 రకం పత్తి విత్తనాలను లోపాయికారిగా అమాయక రైతులు కొందరు దళారుల వద్ద కొనుగోలు చేసి సాగు చేస్తున్నారు. దాంతో దిగుబడులు రాక నష్టపోవడమే కాకుండా పర్యావరణానికి విఘాతం కల్గిస్తున్నారు. ఈమేరకు షాద్‌నగర్ ఏడీఏ నిశాంత్‌కుమార్ 'ఆంధ్రజ్యోతి'తో పలు విషయాలు పంచుకున్నారు.

ప్రశ్న: వానాకాలం సాగు చేసేందుకు విత్తన నిల్వలు ఉన్నాయా?

జవాబు : ప్రధానంగా పత్తి 40,826 ఎకరాల్లో, మొక్కజొన్న 34,279, వరి 30,433 ఎకరాల్లో సాగుచేస్తున్నారు. సాగుకు సరిపడే నిల్వలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయి.

ప్రశ్న: బీటీ-3 పత్తి విత్తన సాగుపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు : నల్లరేగడి భూముల రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొందరు దళారులు వారిలో ఆశ పెంచి పత్తి బీటీ-3 రకం విత్తనాలను అంటగడుతున్నారు. గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని నిఘా పెట్టాం. ఆ విత్తనాలను విక్రయించినా.. కొనుగోలు చేసినా కఠిన చర్యలుంటాయి.

ప్రశ్న: గ్లైఫోసెట్ వాడటం వల్ల వాటిల్లే నష్టాలు ఏమిటి?

జవాబు : బీటీ-3 పత్తి విత్తన సాగు తరువాత కలుపు నియంత్రణ కోసం పత్తి పైరుపై గ్లైఫోసెట్(కలుపు నియంత్రణ మందు) పిచికారీ చేస్తున్నారు. దాంతో భూమి దెబ్బతిని, పర్యావరణానికి విఘాతం కలుగుతున్నది. క్రమక్రమంగా నేల సాగుబడికి పనికి రాకుండా పోతుంది. గ్లైఫోసెట్ వల్ల మనుషులకు క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన జబ్బులు వస్తున్నాయి. పర్యావరణానికీ ముప్పు ఉండటంతో ప్రభుత్వం నిషేధించింది.

ప్రశ్న: విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి?

జవాబు : లైసెన్స్ పొందిన వ్యాపారుల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి. విధిగా రసీదు తీసుకోవాలి. దానిపై విత్తనం పేరు, లాట్ నెంబరు, కాలపరిమితి తప్పక ఉండాలి. రైతు సంతకం చేసి, డీలర్ నుంచి కూడా తీసుకోవాలి. విత్తనాలను సాగుచేసి, పంట చేతికొచ్చే వరకు రసీదును, విత్తన ప్యాకెట్ కవర్‌ను భద్రపర్చుకోవాలి.

ప్రశ్న: బ్లాక్‌లో, అధిక ధరల విక్రయాలను ఎలా అరికడతారు?

జవాబు : విత్తన దుకాణాలను తరచూ తనిఖీ చేస్తాం, స్టాక్‌ను, స్టాక్ బోర్డులు, ధర పట్టికల నిర్వహణను పరిశీలిస్తాం. రైతుల్లో కూడా అవగాహనను పెంచుతాం. ఎమ్మార్పీ ధరకే విత్తనాలు, ఎరువులు విక్రయించాలి. బ్లాక్ చేసి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం.

విద్యుత్ అధికారుల కొత్త ఫోన్ నంబర్లు

యాచారం, మే 25(ఆంధ్రజ్యోతి): మండలాల్లో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ ఏఈ, సబ్‌స్టేషన్ల ఫోన్ నంబర్లను మార్చాయి. ఈమేరకు వినియోగదారులు గమనించాలని అధికారుల తెలిపారు. మారిన నంబర్లు... ఇబ్రహీంపట్నం డీఈ ఆపరేషన్స్-8712472471, ట్రాన్స్‌కో కంట్రోల్ రూం-8712472473, ఏడీఈ ఆపరేషన్స్ తుర్కయంజాల్-8712472474, ఏడీఈ ఆపరేషన్స్ ఇబ్రహీంపట్నం-8712472475, ఇబ్రహీంపట్నం ఏఈ సాంకేతిక నిపుణులు-8712472476, అబ్దుల్లాపూర్‌మెట్ ఏఈ ఆపరేషన్స్ 8712472477, ఇబ్రహీంపట్నం ఏఈ ఆపరేషన్స్-8712472478, ఇబ్రహీంపట్నం ఫీజ్ ఆఫ్ సెల్-8712472479, మంచాల ఏఈ-8712472480, యాచారం ఏఈ-8712472481, తుర్కయాంజాల్ ఏఈ-8712472482, తుర్కయాంజాల్ ఫీజ్ ఆఫ్‌సెల్-1 8712472483, తుర్కయంజాల్ ఫీజ్ ఆఫ్‌సెల్2-8712472484, ఏఈ ఇంజాపురం-8712472484, ఇంజాపురం ఏఈ-8712472485, ఇంజానురం ఫీజ్ ఆఫ్‌సెల్-8712472486, ఆదిభట్ల ఫీజ్ ఆఫ్‌సెల్- 8712472487, ఆదిభట్ల ఏఈ-8712472488, ఇబ్రహీంపట్నం ఏఈఅకౌంట్స్-8712472489, ఇబ్రహీంపట్నం జూనియర్ అకౌంట్స్ అధికారి-8712472490, ఇబ్రహీంపట్నం సబ్‌స్టేషన్-8712472492, ఎలిమినేడు సబ్‌స్టేషన్-8712472494, రాయపోల్ సబ్‌స్టేషన్-8712472495, రాందాస్‌పల్లి సబ్‌స్టేషన్-8712472497, మంచాల సబ్‌స్టేషన్-87124 72498, బోడకొండ సబ్‌స్టేషన్-8712472499, ఆరుట్ల సబ్‌స్టేషన్-8712472500, లోయపల్లి సబ్‌స్టేషన్-8712472501, యాచారం సబ్‌స్టేషన్ -8712472502, మాల్ సబ్‌స్టేషన్-8712472503, నల్లవెల్లి సబ్‌స్టేషన్-8712472504, గున్‌గల్ సబ్‌స్టేషన్-8712472505, చిన్నతూండ్ల సబ్‌స్టేషన్-8712472506, మేడిపల్లి సబ్‌స్టేషన్-8712472507, నందివనపర్తి సబ్‌స్టేషన్-8712472508, మంతన్‌గౌరెల్లి సబ్‌స్టేషన్-8712472509, ఇంజాపురం ఆపరేషన్స్-8712472510, తుర్కయాంజాల్ ఆపరేషన్స్-1- 8712472511, తుర్కయాంజాల్ ఆపరేషన్స్-2-8712472512, ఇంజాపురం సబ్‌స్టేషన్-8712472513, తాటిపర్తి స్టేషన్-8712472514 నంబర్లను సమస్యలుంటే వినియోగదారులు సంప్రదించాలని ఏడీ సీతారాం కోరారు.

కంపు.. కంపు

- పొంగిపొర్లుతున్న మురుగు
- ఎక్కడ పడితే అక్కడ చెత్తా చెదారం
- దుర్వాసనతో ప్రజల అవస్థ
- నిర్లక్ష్యపు నీడలో అధికారులు
- కొత్తూర్ మండలం ఇన్ముల్‌నర్వలో దుస్థితి



ఇన్ముల్‌నర్వ-కొత్తూర్ రోడ్డులో పొంగిపొర్లుతున్న మురుగు

కొత్తూర్, మే 25(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో కంపు తండావిస్తోంది. గ్రామంలో ఎక్కడ చూసినా చెత్త, చెదారం దర్శనమిస్తోంది. భూగర్భ మురుగునీటి కాలువల నుంచి మురుగునీరు పొంగి ప్రవహిస్తోంది. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగానే గ్రామం దుర్గంధంతో నిండిపోయిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ బహిరంగంగా చెత్త, చెదారం వేస్తున్నారో ఆ ప్రాంతంలో పందులు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. రోజుల తరబడి చెత్త, చెదారం ఎత్తకపోవడంతో కుప్పలు కుప్పలుగా పేరుకపోయి దుర్గంధం, దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. అటుగా వెళ్లే గ్రామస్థులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇన్ముల్‌నర్వ నుంచి కొత్తూర్‌కు వెళ్లే రోడ్డు పక్కన భూగర్భ మురుగునీటి కాలువల నుంచి మురుగునీరు పొంగి పొర్లుతోంది. అక్కడ తీవ్ర దుర్గంధం ఏర్పడడంతో దుర్వాసన వస్తోందని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ రోడ్డు గుండా వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. చెత్త, చెదారంతో మురుగునీటి ప్రాంతాల్లో పందులు స్థావరాలు ఏర్పరచుకున్నాయి. దోమలు స్వైర విహారం చేస్తుండడంతో రాత్రి సమయాల్లో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



నివాసాల మధ్య పేరుకుపోయిన చెత్తాచెదారం

అశ్రునయనాలతో విజయ్‌కుమార్ అంత్యక్రియలు



అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్న పోలీసులు, పాల్గొన్న గ్రామస్థులు

షాబాద్, మే 25(ఆంధ్రజ్యోతి) : శంషాబాద్ మండల పరిధిలోని పెద్దషాపూర్ వద్ద శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దాదె విజయ్‌కుమార్(39)అంత్యక్రియలు స్వగ్రామంలో అశ్రునయనాలతో నిర్వహించారు. శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ్‌కుమార్ షాబాద్ మండలం కుర్వగూడకు చెందినవారు. ఆయన మరణ వార్త విన్న బంధువులు, మండల ప్రజలు పెద్దఎత్తున అంత్యక్రియలకు తరలివచ్చారు. స్వగ్రామంలో ఆదివారం పోలీసులు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబసభ్యులు, తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. విజయ్‌కుమార్‌కు భార్య స్వాతి, ఇద్దరు కుమారులు అశ్వద్, అరిహంత్. తండ్రి రిటైర్డ్ ఏఎస్సై. కాగా, అంత్యక్రియల్లో శంషాబాద్ జోన్ డీసీపీ బి.రాజేష్, ఏసీపీ శ్రీకాంత్‌గౌడ్, శంషాబాద్, షాబాద్ ఇన్‌స్పెక్టర్లు నరేందర్‌రెడ్డి, కాంతారెడ్డి, 2006 పోలీస్ కానిస్టేబుల్ బ్యాచ్‌కు చెందినవారు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. కాగా, తమ స్నేహితుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంపై కానిస్టేబుళ్లు కన్నీళ్లు పెట్టుకున్నారు. మాతో ఎంతో సరదాగా ఉండే విజయ్ ఇక లేరు అని విషయాన్ని వారు జీర్ణించలేపోతున్నారు.

కోలుకుంటున్న ప్రమాద బాధితులు

శంషాబాద్ రూరల్ : మండల పరిధిలోని పెద్ద షాపూర్ హైదరాబాద్-బెంగళూర్ జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ హెడ్ కానిస్టేబుల్ డి.చెన్నయ్య, పెట్రో మొబైల్ డ్రైవర్ ఇ.శ్రీనివాస్, మహారాష్ట్రకు చెందిన లారీడ్రైవర్‌లకు తీవ్రగాయాలు కాగా.. వారు నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు చెప్పారని పోలీసులు తెలిపారు. అయితే, శనివారం రాత్రి 11.30 గంటలకు పెద్దషాపూర్ హైదరాబాద్-బెంగళూర్ జాతీయ రహదారిపై లారీ(ఎంహెచ్04 జేయూ 8209) అదుపు తప్పి చెట్టును ఢీకొందని డయల్ 100కు కాల్ వచ్చింది. అప్రమత్తమైన పోలీసులు పెట్రో మొబైల్-1 హెడ్ కానిస్టేబుల్ డి.విజయ్‌కుమార్, మరో హెడ్ కానిస్టేబుల్ డి.చెన్నయ్య ప్రమాద స్థలానికి వెళ్లారు. వీరిలో పాటు ట్రాఫిక్ పెట్రో మొబైల్-2 ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ యాదయ్య, డ్రైవర్ శ్రీనివాస్ ఘటన స్థలానికి చేరుకుని రోడ్డు ప్రమాదానికి గురైన మహారాష్ట్రకు చెందిన లారీని పక్కకు తీసి ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు. ఈక్రమంలో షాబాద్ నుంచి శంషాబాద్ వైపు వస్తున్న కర్ణాటకకు చెందిన మరో లారీ (కేఏ56 6430) వేగంగా వీరి వైపు దూసుకొచ్చింది. డ్రైవర్ రమేష్ కాంబ్లి మద్యం మత్తులో పెట్రో మొబైల్-1, 2 వాహనాలను బలంగా ఢీకొనడంతో హెచ్ కానిస్టేబుల్ విజయ్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా చెన్నయ్య, యాదయ్య, డ్రైవర్ శ్రీనివాస్‌లకు తీవ్రగాయాలయ్యాయి. ఇతర పోలీస్ సిబ్బంది గాయపడగా శంషాబాద్‌లోని ట్రైడెంట్ ఆస్పత్రికి తరలించారు. ఏసీపీ శ్రీకాంత్‌గౌడ్, సీఐ నరేందర్‌రెడ్డిలు క్షతగాత్రులను పరామర్శించి, మెరుగైన వైద్యం నిమిత్తం యశోదకు తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్లు చెప్పినట్లు సీఐ తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు రమేష్ కాంబ్లిని అదుపులోకి తీసుకున్నారు. ఈమేరకు నేడు అతడిని రిమాండ్‌కు తరలిస్తామన్నారు.

ఆయిల్‌పామ్ వైపు అడుగులు

(ఐదో పేజీ తరువాయి)

ఆయిల్‌పామ్ సాగును ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లాలో 2023-24 సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు చేశారు. 2024-25 సంవత్సరంలో మొదటిసారిగా జిల్లేడ్ చౌదరిగూడ, కొందుర్గు మండలంలో 48 మంది రైతులు 147.55 ఎకరాల్లో పంటలను సాగు చేసినట్లు ఉద్యాన వనశాఖ అధికారులు తెలుపుతున్నారు. ఎకరం విస్తీర్ణంలో 50 నుంచి 57 ఆయిల్ పామ్ మొక్కలను నాటుకోవచ్చు. నల్లరేగడి, ఎర్ర నేలలు ఈ పంటకు అనువైనవి. చౌడుభూములు ఆయిల్‌పామ్ సాగుకు అనువైన నెలలు కాదు. మార్కెట్‌లో ఆయిల్ పామ్‌కు డిమాండ్ ఉండటం, పెట్టుబడి సాయం ప్రభుత్వమే అందజేస్తుండటంతో రైతులు కూడా ఆసక్తి చూపుతున్నారు.

రికార్డు స్థాయిలో పెరిగిన ధర

ప్రపంచ వ్యాప్తంగా ఆయిల్ పామ్ నూనెల వినియోగం పెరగడంతో ధర కూడా రికార్డు స్థాయిలో పలుకుతోంది. గతేడాది వరకు క్వింటా ఆయిల్‌పామ్ ధర రూ.14 వేలు ఉండగా, సెప్టెంబరులో రూ. 17 వేలు, అక్టోబరులో రూ.19వేలు, నవంబరులో రూ.20 వేలు రేటు పలికింది. ప్రస్తుతం మార్కెట్‌లో ఆయిల్‌పామ్ ధర రూ.20,058 వేలుగా ఉంది.

ప్రభుత్వ ప్రోత్సాహం

ఆయిల్ పామ్ సాగుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేషనల్ మిషన్ ఎడిబుల్ ఆయిల్-ఆయిల్ పామ్ స్కీం ప్రవేశపెట్టి రాయితీలు అందిస్తున్నాయి. రూ.193 విలువ చేసే ఆయిల్ పామ్ మొక్కను ప్రభుత్వం రూ.20 అందిస్తుంది. ఎకరాకు దాదాపుగా 50 నుంచి 57 మొక్కల వరకు అవసరం ఉంటుంది. ఆయిల్ పామ్ సాగు పెట్టుబడిగా ప్రభుత్వం ఏటా ఎకరాకు రూ.2,100 పెట్టుబడి అందిస్తుంది. అలాగే అంతర్ పంటల సాగు కోసం మరో రూ.2,100 కూడా ఇస్తుంది. నాలుగేళ్ల వరకు ఈ పెట్టుబడి సాయం ప్రభుత్వం అందిస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం సబ్సిడీతో డ్రిప్ అందిస్తుంది. అలాగే చిన్న, సన్నకారుల రైతులకు 80 శాతం నుంచి 90 శాతం సబ్సిడీపై పంపిణీ చేస్తుంది.

ప్రభుత్వ ప్రోత్సాహంతో సాగుచేశా..



ప్రభుత్వ సహకారంతో నాలుగు ఎకరాల్లో సంవత్సరం క్రితం ఆయిల్‌పామ్ పంటను సాగు చేశా. అధికారుల సూచనల మేరకే పంటలో మెళకువలు పాటిస్తున్నాను. అయితే, పంట సాగు కోసం ఇప్పటివరకు లక్ష రూపాయల వరకు ఖర్చు చేశాను.

- మహ్మద్ మైమూద్, జిల్లేడ్ చౌదరిగూడ

రవాణా సౌకర్యం కల్పించాలి

- మంత్రి పొన్నంకు ఏఎంసీ చైర్‌పర్సన్ గీత వినతి

ఆమనగల్లు, మే 25(ఆంధ్రజ్యోతి): బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆదివారం ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా నర్సింహ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆడిటోరియంలో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాల్లో నెలకొన్న సమస్యల గురించి మంత్రికి విన్నవించారు. అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయాలని కోరినట్లు గీతా నర్సింహ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరగా మంత్ర సానుకూలంగా స్పందించినట్లు ఆమె పేర్కొన్నారు.

ఘనంగా బీరప్ప బోనాలు



షాబాద్ : బోనాలతో తరలిన మహిళలు

షాబాద్, మే 25(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఆస్పల్లిగూడ గ్రామంలో ఆదివారం బీరప్ప బోనాలు కనులపండువగా నిర్వహించారు. ఐదేళ్లకోసారి బీరప్ప బోనాల ఉత్సవాలు నిర్వహిస్తారు. మహిళలు బోనాలు బీరప్ప స్వామి ఆలయానికి బోనాలతో తరలివెళ్లి నైవేద్యం సమర్పించారు. దారిపొడవున పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు అలరించాయి. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ ఉత్సవానికి తమవంతు సాయంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి సతీమణి కవిత, మాజీ సర్పంచ్ ఎలుగంటి ప్రతాప్‌రెడ్డి రూ.51వేల నగదును ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు.



యాచారం : పూజలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, తదితరులు

దైవభక్తి సమాజంలో శాంతికి దోహదం

యాచారం : ప్రతీ ఒక్కరు దైవభక్తి కలిగి ఉంటే సమాజంలో శాంతి నెలకొంటుందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మల్కీజ్‌గూడ గ్రామంలో శ్రీ బీరప్ప స్వామి ఆలయంలో స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు కె.రమేష్‌గౌడ్, పి.బాషాలతో పాటు పలువురు కురుమలు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

తలకొండపల్లి, మే 25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం ఏర్పాటు కోసం అవసరమైతే ఆమరణ నిరహార దీక్ష ప్రారంభిస్తామని గట్టిప్పలపల్లి జేఏసీ నాయకులు ప్రకటించారు. గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు ఆదివారం 210 వ రోజుకు చేరాయి. జేఏసీ నాయకులు, యువకులు, వివిధ పార్టీల నేతలు, మెదక్‌పల్లి, వెంకట్రావ్‌పేట, బొమ్మరాశిపల్లి గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. దీక్షలకు మద్దతుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసే 11 మండలాల జాబితాలో గట్టిప్పలపల్లిని చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలన్నారు.



దీక్షలో జేఏసీ నాయకులు

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

కడ్తాల్, మే 25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన నర్సింహ, వరికుప్పల సత్యమ్మలు అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం మృతుల కుటుంబాలను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.3వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పించారు. పరామర్శించిన వారిలో వెంకటయ్య, యాదయ్య, శేఖర్, యాదగిరి, కృష్ణయ్య, జంగయ్య, మల్లేశ్, బాలు, కుమార్, మహేశ్ తదితరులు ఉన్నారు.

కేంద్ర పథకాలను వినియోగించుకోవాలి

చేవెళ్ల/షాద్‌నగర్ రూరల్, మే 25 (ఆంధ్రజ్యోతి): కేంద్ర పథకాలను వినియోగించుకోవాలని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు ఎ.అనంతరెడ్డి, జిల్లా యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో బీజేపీ నాయకులతో కలిసి ప్రధాని మోదీ మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వారు వీక్షించారు. చేవెళ్ల మండల బీజేపీ నాయకులు టీవీ ద్వారా వీక్షించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కృష్ణమోహన్, అభిషేక్ రెడ్డి, జయసింహరెడ్డి, మధుకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. కాగా, ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్దలోని ఓ హోటల్లో బీజేపీ నాయకులు మన్‌కీబాత్‌ను వీక్షించారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ జరిపిన యుద్ధం గూర్చి మోదీ వివరించినట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్ గుప్త ఈ సందర్భంగా తెలిపారు. నాయకులు అంజయ్యగౌడ్, గిరి, శివ, ఆనంద్ మహేష్ తదితరులు ఉన్నారు.

చేవెళ్ల: మన్‌కీబాత్‌ను వీక్షిస్తున్న నాయకులు



క్రైం కార్నర్

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం

- స్కూటర్‌పై నుంచి జారిపడి మహిళ మృతి

చేవెళ్ల, మే 25(ఆంధ్రజ్యోతి): స్కూటర్‌పై నుంచి జారిపడి మహిళ మృతి చెందిన ఘటన ఆదివారం ఉదయం చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన మంగలి సత్యనారాయణ భార్య లక్ష్మి(32) చేవెళ్ల పట్టణ కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో ఆయాగా పని చేస్తోంది. రోజు మాదిరిగానే ఆదివారం ఉదయం 8.30 గంటలకు చేవెళ్ల పట్టణ కేంద్రానికి వచ్చింది. అయితే, స్కూల్ బస్ వెళ్లిపోవడంతో అటుగా వెళ్తున్న మహేందర్ అనే వ్యక్తి స్కూటర్‌పై వస్తుండగా లిఫ్ట్ అడిగింది. దాంతో మహేందర్ స్కూటర్‌పై లక్ష్మిని ఎక్కించుకొని కొద్ది దూరం వెళ్లాడు. ఈక్రమంలో లక్ష్మి జారిపడడంతో తలకు తీవ్ర రక్తగాయాలు కావడంతో పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ మృతి చెందింది. ఆమె భర్త సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

స్కూటీని లారీ ఢీకొన్న ఘటనలో యువకుడు..



దేవ్‌సింగ్ (ఫైల్)

కందుకూరు, మే 25(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బేగంపేట గ్రామ పంచాయతీ (గాజుల బూర్జు తండా)కు చెందిన రమావత్ దేవ్ సింగ్(24) శనివారం సాయంత్రం స్కూటీపై కూరగాయలు కొనేందుకు బేగంపేట గ్రామానికి వెళుతుండగా గ్రామ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ స్కూటీని బలంగా ఢీకొంది. దాంతో దేవ్‌సింగ్ తనకు బలమైన గాయాలయ్యాయి. 108 అంబులెన్స్‌లో మహేశ్వరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. దేవ్‌సింగ్ అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆదివారం సీఐ సీతారాం, నేతృత్వంలో ఎస్సై పరమేష్ కేసు నమోదు చేసుకున్నారు.

బైక్‌ను పాల వ్యాన్ ఢీకొనడంతో మరొకరు..



గోపి (ఫైల్)

మాడ్గుల, మే 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని కలకొండ గ్రామానికి చెందిన మేకల గోపి(24)రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు. కలకొండకు చెందిన మేకల సాయిలు కూతురు రిసెప్షన్ యాచారం మండలం మాల్‌లో ఆదివారం రాత్రి జరిగింది. సాయిలు కుమారుడు గోపి అతని స్నేహితుడైన గిన్నె మహేష్‌లు బైక్‌పై విందుకు వెళ్లారు. తిరుగు సమయంలో కొల్కులపల్లి వైన్‌షాప్ సమీపంలోకి రాగానే ఓ పాల వ్యాన్ బైక్‌ను ఢీకొట్టడంతో గోపికి తీవ్ర గాయాలయ్యాయి. 108 అంబులెన్స్‌లో మాల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పినట్లు సీఐ తెలిపారు. మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన మహేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌లోని ఓ ప్రవేటు ఆస్పత్రికి తరలించారు. మృతుడు గోపి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు.

రైలుకింద పడి వృద్ధుడి ఆత్మహత్య

శంకర్‌పల్లి, మే 25(ఆంధ్రజ్యోతి): రైలుకింద పడి ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వికారాబాద్ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ హరి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని చిన్నశంకర్‌పల్లికి చెందిన జొన్నాడ బాల్‌రాజ్‌గౌడ్(55) ఆదివారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. నగరం నుంచి వికారాబాద్ వైపు వెళ్లే హుస్సేన్ సాగర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైల్ లోకోపైలెట్ చిన్నశంకర్‌పల్లి రైల్వే గేటు వద్ద మృతదేహం ఉందనే విషయం చెప్పాడు. మృతుడి భార్య విమల నాలుగేళ్ల క్రితం మృతి చెందడంతో, బాల్‌రాజ్‌గౌడ్ అప్పటి నుంచి మనోవేదనతో బాధ పడుతుండేవాడని తెలిపారు. జీవితంపై విరక్తిచెంది రైలుకింద పడి మృతిచెందాడని చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు మల్లేషం, శ్రీకాంత్‌లు ఉన్నారు.

వ్యక్తిని ఢీకొన్న కారు.. తీవ్ర గాయాలు


ఆదిభట్ల, మే 25 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై రాజు కథనం మేరకు.. తుర్కయంజాల్ మున్సిపల్‌కు చెందిన పున్న ఎల్లయ్య(73) తుర్కయంజాల్ సమీపంలోని కమాన్ వద్ద రోడ్డు దాటుతుండగా బీఎన్‌రెడ్డి నుంచి ఇబ్రహీంపట్నం వైపు వెళుతున్న షిఫ్ట్ డిజైర్ కారు అతివేగంగా ఎల్లయ్యను ఢీకొనడంతో ఎడమ కాలుకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు ఎల్బీ నగర్‌లోని శ్రీకర ఆసుపత్రికి తరలించారు. అతివేగంగా, నిర్లక్ష్యంగా కారు నడుపుతూ వ్యక్తిని ఢీకొట్టిన కారు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని ఎల్లయ్య కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

మహిళను వేధిస్తున్న యువకుడిపై కేసు

ఆదిభట్ల, మే 25 (ఆంధ్రజ్యోతి): మహిళను వేధిస్తున్న యువకుడిపై కేసు నమోదైన ఘటన ఆదిభట్ల పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై రాజు కథనం మేరకు.. ఇబ్రహీంపట్నంకు చెందిన బుద్దుల ప్రవీణ్(20) 2022లో బొంగ్లూర్ సమీపంలోని ఈకామ్ ఎక్స్‌ప్రెస్‌లో సెక్యూరిటీ గార్డుగా చేరాడు. ఈక్రమంలో అదే కంపెనీలో ఓ మహిళతో ఇతనికి పరిచయం ఏర్పడింది. ఇద్దరూ స్నేహితులుగా మారారు. ఈక్రమంలో మహిళ ఉద్యోగం మానేసి ఇంట్లోనే ఉంది. ప్రవీణ్ ఆ మహిళకు తరచూ ఫోన్ చేసి వేధిస్తూ.. తనను ప్రేమించాలని, తనతోపాటు రావాలని, లేకపోతే ఇంటికి వస్తానని వేధింపులకు గురిచేస్తున్నాడు. ఈ విషయం మహిళ తన భర్తకు చెప్పడంతో ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి అరెస్ట్‌చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- క్లాస్‌మేట్ కుటుంబానికి ఆర్థిక సాయం



కందుకూరు, మే25(ఆంధ్రజ్యోతి): జడ్పీహెచ్ఎస్(కందుకూరు) 2000 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆదివారం కందుకూరు క్రాస్ రోడ్డులోని శుభం కన్వెన్షన్‌లో కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఆటపాటలతో రోజంతా ఆనందంగా గడిపారు. వారికి పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు చారి, అయూబ్, ఆనంద్, పెంటారెడ్డి, లక్ష్మా రెడ్డి, సుదర్శన్‌లను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమాన్ని జాంగీర్ పాషా, ఓమ్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, శ్రీనివాస్, రవిందర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇటీవల రాజ్ అనే క్లాస్‌మేట్ మరణించడంతో అతడి కుటుంబానికి ఆర్థికసాయం చేయడానికి ముందుకొచ్చారు. జాంగీర్ పాషా రూ.20 వేలు ఇవ్వగా మిగతా స్నేహితులు 100 మందికి పైగా ఆర్థిక సాయం చేశారు.